International Journal of Academic Research
ISSN: 2348-7666 : Vol.2, Issue-4(1), October-December, 2015
Impact Factor : 1.855

# ఆధునిక సాహిత్యం - మానవతా దృక్పథం

**డా॥ పులపర్తిశ్రీనివాసరావు**
**తెలుగుశాఖ, ఆంధ్ర విశ్వవిద్యాలయం**
**9491265598**

మానవ సంక్షేమాన్ని, మానవ ప్రగతిని లక్ష్యంగా పెట్టుకొని మానవుడు తోటి మానవుని గరించి శుభకామనలో చేసే ఆలోచనా రీతిని మానవతా వాదంగా పరిగణించవచ్చు. దీన్ని మానవతా వాదం అనడం కన్నా మానవతా దృక్పథం అనడం సమంజసం. ఈమానవతా దృక్పథానికి మూలం ప్రేమ. మానవుడు తోటి మానవునిపై ప్రేమను కారుణ్యాన్ని, సౌహార్దాన్ని చూపినపుడు నేటి సమాజంలో కనిపిస్తున్న ఈ అసమానతలు, అరాచక పరిస్థితులు తొలగిపోయి అందరూ సుఖమయమైన జీవితం గడిపే అవకాశం లభిస్తుంది. కనుక మానవతా దృక్పథమనేది ఎంత ప్రధానమైన అంశమో మనం అర్థం చేసుకోవచ్చు.

ప్రస్తుత సమాజంలో మానవతా దృక్పథం అత్యంత ఆవశ్యకం ప్రపంచీకరణ ప్రభావం, ఆధునికీకరణ, మొదలైన వాటి వల్ల మానవసంబంధాలు దెబ్బతింటున్నాయి. దీనివల్ల సమాజాలు అనాదిగా పునాదిని కోల్పోతున్నాయి. కాబట్టి ఇటువంటి పరిస్థితిని గమనించిన రచయితలు, కవులు, అక్షరాలనే ఆయుధాలతో సమాజాన్ని సంస్కరించడానకి ప్రయత్నించారు సమాజంలో మానవత్వాన్ని నిలపడానకి, సమాజంలో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నం చేశారు దీనిలో భాగంగానే కవిత్వం, కథ కథానిక, నవల, నాటకం మొదలైన సాహిత్య ప్రక్రియల ద్వారా మానవతా సందేశాన్నిస్తున్నారు.

సంస్కృత వాఙ్మయంలో కూడా మానవతావాదం గురించి ప్రస్తావన ఉంది నాలుగు వేదాల్లోనూ ఋగ్వేదం అతి ప్రాచీనమైంది. ఇది వివిధ దేవతల స్తోత్రరూపమే అయినా చాలా సందర్భాల్లో సాంఘిక పరమైన అంశాలు కూడా ఇందులో దర్శనమిస్తాయి.

***సమానీవ ఆకూతి: సమానా హృదయానివ:***
***సమానమస్తు దో మనో యధా వ: సునహాసతి*** .

ఇది ఋగ్వేదంలో చివరిమంత్రం మీరందరూ ఐక్యంతో ఉందురు గాక! మీఅందరి సంకల్పం ఏక విధంగానే ఉండుగాక! మీ హృదయాలు ఏకమగుగాక! మీ అంత:కణాలు ఏకీభవించుగాక! అని ఈ ఋక్కు భావం. ఈ మంత్రం ఋత్విగ్యజ మానులను గరించి చెప్పబడినా, అందరికీ అన్నివేళలా ఉపదేశింపదగిన నీతిగా భావింపవచ్చు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో మానవతావాదం గురించి రచనలుచేసిన వారు చాలామంది ఉన్నారు.

బాలగంగాధర తిలక్, వేమన, గురజాడ, జాషువా, బోయి భీమ్మన్న, ఆవత్ససోమసుందర్, కుసుమధర్మన్న కాళాజీ నారాయణరావు మొదలైన కవులు రచయితలు ఎందరో ఉన్నారు.

1930 నుంచే పఠాభి, శిష్లా శ్రీశ్రీ, కవికొండల మొదలైన యువకవులు భావ కవిత్వంలోని నీరస భావాలను పసిగట్టి భాక కవిత్వం బలోపేతం కాకుండా జాగ్రత్త పడుతూ వచ్చారు. 1933-34 నుండే ప్రధానంగా శ్రీశ్రీ అభ్యుదయ గేయాలతో తెలుగు కవితా లోకంలో అలజడి సృష్టించారు. 1935 నుండి 1955 వరకూ ఉచ్ఛస్థితిలో మానవ కళ్యాణాన్ని, సమ సమాజ నిర్మాణాన్ని బలంగా కోరుకున్న అభ్యుదయ కవిత్వం 1955 నాటి తెలంగాణా పోరాట విరమణతో బలహీనమైపోయింది. ఈ సామాజిక నేపధ్యంలో మంచి గంధంలా పరిమళించే కవితా రహస్యాలకు సొంతం చేసుకున్న దేవరకొండ బాలగంగాధర తిలక్ లాంటి మానవతా వాద కవులు పుట్టుకొచ్చారు. భావ కవుల అభివ్యక్తినీ, అభ్యుదయ కవుల వాస్తవ దృష్టిని సొంతం చేసుకున్న కవులు, కవిత్వంలో మానవతా వాదానికి పెత్తపీట వేశారు.

కవిత్వంలో తిలక్ భావ నవ్యతను కోరాకున్నాడు అభ్యుదయ వాస్తవ జీవన జీవనచిత్రణం కోరుకున్నాడు. ఆర్తగీతం, ప్రార్ధన వంటి గేయ సంబంధమైన నడకలో నడచిన గీతాలు తిలక్‌లోని మానవతావాదానికి పరాకాష్టగా కనిపిస్తాయి.

"నేడు నేను కన్నీరుగా కరిగిన గీతకను, సిగ్గుతో రెండుగా చీలిన వెదురు బొంగును మంటలో అంతరాంతర దగ్ధమైన బూడిదను, పైన దైవమునకు క్రింద మానవునికి జవాబు చెప్పవలసిన వాణ్ణి రసాతలమంత శిరస్సు వంచిన వాణ్ణి అని తన కర్తవ్యాన్ని గుర్తు చేశాడు తర్వాత ఈరోజు నేను చూసిన దేమిటని ప్రశ్నించుకుని

"నేను చూశాను నిజంగా ఆకలితో అల్లాడి మర్రి చెట్టు క్రింద
మరణించిన ముసలివాణ్ణి
నేను చూశాను నిజంగా నీరంధ్ర వర్షాన వంతెన క్రింద నిండు
చులాలు ప్రసవించి మూర్ఛిల్లిన దృశ్యాన్ని నేను చూశాను తల్లిలేక తండ్రిలేక ఏడుస్తూ ఏడుస్తూ
మంజేతుల కన్నులు తుడుచు కుంటూ మురికి కాల్వపక్కనే నిద్రించిన మూడేళ్ళ పసి బాలుణ్ణి

***"నేను చూశాను నిజంగా మూర్తీభవత్ దైన్యాన్ని హైన్యాన్ని
క్షుభితాశ్రు కల్లోల నీరధుల్ని గచ్ఛత్ శవాకార వికారుల్ని"***

మనసును కలచి వేసిన దుర్ధర దారిద్ర్య విషాద దృశ్యాలను మన కళ్ళముందుంచుతాడు. అంతటితో ఆగక ఇది ఏ నాగరికతకు ఫలశ్రుతి? ఏ విజ్ఞాన ప్రకర్షకు ప్రకృతి? ఏ బుద్ధదేవుడి జన్మ భూమికి గర్వస్మృతి? అంటూ ప్రశ్నిస్తాడు చివరకు మానవతలేని లోకాన్ని స్తుతిరలేనంటాడు. మానవత గురించి సాహిత్యంలో ప్రస్తుతించిన కవుల్లో తిలక్ మొదటి స్థానంలోనే ఉంటాడనడానికి ఈ ఉదాహరణలు నిదర్శనం.

ఆధునిక జీవితమూ శాశ్వతమూ వంటి భావనలను వదిలి భౌతిక ప్రపంచంలోనే ఉన్న మానవ జీవితాన్ని సంపూర్ణమైనదిగా మార్చుకోవాలని వచ్చే దృక్పధం (సాహిత్యపదాల డిక్షనది) ఇది.

(Towards the end of the middle age there was a renewed interest in those studies that stressed the impartance of man this facilities, affairs, warldly aspirations and well being (Encydopeta Britancia)

ఈ మాటలు మానవతావాదాన్ని దాని ధోరణిని స్పష్టం చేసున్నాయి మనిషి బాగును అవసరాలను కోరికలను ఉత్తమ స్థితిని ఉన్నతిని కాంక్షించటంగా 19వ శతాబ్దానికి మానవతావాదం రూపు దిద్దుకోంది. ఇక్కడ మతంతో అనుబంధంలేదు. మానవాడి స్వేచ్ఛా ప్రాధాన్నాన్ని ఉన్నతిని కోరింది. ఇది సాహిత్యంలో ప్రతి ఫలించింది.

ఈ సాహిత్యం అంతా హృదయం ద్రవించే వేదనే ఆర్తే ఆవేదన వెనక వేల సంవత్సరాల అణచివేత ఉంది. ఆర్తి అణచివేతదే. ఇలాంటి ద్రన్నస్థితిని ఎన్నో ప్రతేకలతో దళిత సాహిత్యం. అణచివేత తిరుగుబాటు ధోరణి చూపుతూంది. సమాజం చేతిలో దళిత సాహిత్యం, అణచివేత తిరుగుబాటు ధోరణిచూపుతూంది. సమాజం చేతిలో అతలాకుతలమైన జీవితాలు ఇలా ఉండటానకి కారణం తాను మనషినని, తన పక్కవాడూ మనిషేనని మర్చిపోవడం మనిషి తనం పోయక ఇక మానవత్వం ఎక్కడ?

తెలుగులో రామాయణ కల్పవృక్షం తర్వాత జ్ఞానపీఠ్ అవార్డు పొందిన కవిత్వం సినారె విశ్వంభర మానవత్వ భరితం ఇందులో మనిషి పరిణామక్రమంలో మానవత్వ పరామర్శ ప్రత్యేకం. జాషువా 'విశ్వనరుడ' నుఅని చాటు కొంటే సినారె తన కావ్యానికి నాయకుడు మానవుడు రంగస్థలం విశ్వంభర అని చాటాడు మానవత్వాన్ని ఇతివృత్తం తేదీలతో నిమిత్తం లేని పేర్లతో అగర్యంలేని మానిషి కథ అన్నాడు ప్రస్థావనలో సినారె. ఈ మనిషి ఏ కల్మశమూ అంటని, లేని ఆక్కరకురాని మనిషి,

> “***ఋషిత్వానికి పశుత్వానికి సంస్కృతికి దాష్కృతికి***
> ***స్వచ్ఛందతకు నిర్బంధతకు సమ్రద్ధతకు రౌద్రతకు***
> ***తొలిబీజం మనసు తులా రూపం మనసు***” (విశ్వంధర)

ఆ మనసు, మానవ కల్పిత కులం, మతం, వర్గం, వర్ణం, కలిమిలేమి వంటి అనేక వ్యత్యాసాలు అంటకుండా చూసు కొంటే, వాటి నుంచి ఆ నిర్మలమైన మనసును పరిరక్షించుకొంటే, అది మానవతా పరిమళాలను వ్యాపింప చేస్తుంది.

మానవతావాద ధోరణిలో సాహిత్య రచన చేసిన ఆధునికులలో కొలకలూ ం ఇనాక్ ఎండ్లూరి సుధాకర్ శిఖామణి, కత్తి పద్మారావు, కళ్యాణరావు, మద్దూరి నగేష్‌బాబు, సతీష్ చందర్, ప్రసేన్ చల్లపల్లి స్వరూపరాణి, వంటి వారు కూడా ఉన్నరు.

> “***ఒక పసిపిల్ల దాహానికి***
> ***దాని కళ్ళనే రానచేత తాగించావే పంతాలూ!***
> ***గుండె స్థానంలో నీకు శివలింగం కానీ లేదుకదా***
> ***మీ పురాణ పురుషుల్లానే నావ్వూ ఏ జంతువుకో పుట్టలేదు కదా!*** (ఒంటికంటి కల–మద్దూరినగేష్‌బాబు)

ఇది ఒక జరిగిన సంఘట ఆధాదంగా రాయిబడింది దళిత కులానికి చెందిన ధనం అనే బాలిక పాఠశాలలోని నీటిని తాగితే ఆ ఉపాధ్యాయుడికి కోపం వచ్చింది. విచక్షన కోల్పోయిన ఉపాధ్యాయుడ కోపం ఫలితంగా ధనం ఒక కన్ను కోల్పోయింది. మానవత్వం నశించన ఇటువంటి సందర్భాలు సాహిత్యంలో ప్రాతిబింబ చేసేలా ప్రయత్నంచేశారు రచయితలు.

స్త్రీవా సాహిత్యంలో కూడ మానవా వాదం గురించన దచనలెన్నో ఉన్నాయి సమాజంలో సగభాగమైన స్త్రీలు సమాజం చేతిలో వివక్షకు శారీరక మానసిక హింసకు గురవుతూ దోపిడిని అణచవేతనా భరిస్తూ, వేధింపును తిరస్కారాన్ని సమిస్తూ వచ్చారు. నేడు స్త్రీ చైతన్యం, మనిషిగా స్త్రీని గుర్తించమని కోరుతూ ఉంది.

స్త్రీవా రచయితల్లో రంగనాయకమ్మ ఓల్గా, పి.సత్యవతి, కొండేపూడి నిర్మల, ఘంటశాల నిర్మల, విమల, పాటిబండ్ల రజని మొదలైన వారి రచనల్లో స్త్రీ చైతన్యం వెనక నిల్చిన ప్రోత్సాహక శక్తి మానవతా కోణమే.

***"మాకు మిమ్మల్ని బతికించటమే తెలును***
***ప్రపంచం మీద కసి మిమ్మల్ని దహించిన వేళ***
***మిమ్మల్ని మీరు అనహ్యించుకున్న వేళ***
***లోకం మిమ్మల్ని నిర్దాక్షిణ్యంగా నేల రాసిన వేళ***
***మాకు మిమ్మల్ని సుఖపెట్టడమే తెలును***
***చావడానకి మాదగ్గరకు రాకండి***
***బతకటానికి నానా చావులు చస్తున్న వాళ్ళీం***"(మెహందీస్త్రీల విజ్ఞప్తి ఓల్గా)

సమాజంలో జరిగిన సంఘటనకు ప్రతి స్పందనగా వెలువడ్డ కవిత ఇది. వేశ్యావృత్తిలో ఉన్న స్త్రీ వద్దకు ఎక్కడో విషం తీసుకొని వచ్చిన విటుడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండే నాటిమనిషిగా ఆమె హాస్పిటల్లో చేర్చింది మానవత్వంతో ఆదుకుని పుణ్యానికిపోతే పాపమెదురైంది. మెహందీని పోలీసులు వేధించడం ఇక్కడ మానవత మట్టి కలిసిందని అవగతామవుతుంది.

దళిత సాహిత్యంలో కూడా మానవతా దృక్పధం కనిపిస్తుంది గబ్బిలం రాసిన జాషువా మొదలు నేటి వరకు ఆ సాహిత్యంలో ఈకోరిక సాధారణ సూత్రం అగ్రకులాల నుంచి అణచివేత, శ్రామిక దోపిడి, హింస వేదన ఇలా ఎంతో పొదువుకొని దళిత సాహిత్యం ఆ సాహిత్యం అంతా హృదయం ద్రవించే వేదేనే ఆర్తే ఆ వేదన వెనక కేల సంవత్సరాల అణచివేత ఉంది.

మనిషిలో మానవీయ స్పర్శ మృగ్యమయితే మనిషికీ మృగానికీ వ్యత్యాసమే ఉండదు. మనిషి క్రమంగా అ దశకు పయనస్తున్నాడు నాగరికత నుంచి మంచి నేర్చుకోవడం ఒక స్థితి అయిత, ఆ పరిణామంలో తిరోగమనమో పతనమో కావడం అసబద్ధమే అయినా వాస్తవం అటువటి దశనా మనిషి స్థితిని

***"కాంతకావచ్చు:కావచ్చు కాంచనమ్ము***
***కారణమ్మేది యెనను గాని, జగతి***
***బ్రతుకుటయె ధర్మమై పుట్టి బ్రతుకునట్టి***
***మానవుని జంప నేలను మానవుండు?***"(దీపసభ)

"కాంతకావచ్చు:కావచ్చు కాంచనమ్ము
కారణమ్మేది యెనను గాని, జగతి
బ్రతుకుటయె ధర్మమై పుట్టి బ్రతుకునట్టి
మానవుని జంప నేలను మానవుండు?"(దీపసభ)

సమాజంలో మానవత్వం నశించిపోయిందని సాటిమనిషికి సాయం చేసే ధోరణిమారి స్వార్థం పెరిగిపోయిందని, అలాగే వ్యక్తి యొక్క అమానుష చర్యలే దీనికి కారణమని వాపోయాడు.

***"వ్యక్తికి మరొక్క వ్యక్తి దాస్యమ్ము చేయు***
***దుస్థితిని చావి, నీవ యితోధికముగ***
***నత్తువను మానవుని గుంచెకిత్తువేని***
***క్రొత్త చారుల నతడు పురోగమించు"*** (దీపసభ)

అంటూ వ్యక్తి తాలూకా అమానుష చర్యలకు అతీతంగా జీవించాలనే కోరికను వ్యక్తం చేశాడు. ఇది మనిషికి చేకూరాలని కోరాడు కవి.

మానవత్వం, మంచితనం గురించి కుసుమధర్మన్న గారు
"హరిజ నుండ ఆలకింపుమయ్య మాయ
గుణము అంతరించెరా" అని మాయ కప్పివేయగా మంచితనము కనబడ కుండా పోయింది. మనుష్యులలో హెచ్చు తగ్గులు సంభవించాయి. కులం గొప్పదయ్యింది గుణం అంతరించింది అని బాధపడుతూ సంఘంలో మానవత్వం అనేదే కనిపించట్లేదని ఆవేదన వ్యక్తం చేవాడు హరిజన శతకంలో కుసుమధర్మన్న.

ఈ విధంగా ఆధునిక సాహిత్యంలో ప్రతీ రచయిత తమ రచనలో ఏదో ఒక రూపంలో మానవత్వం గురించి ప్రస్తావిస్తూనే ఉన్నారు. సమాజంలో మానవత్వానికి మసి పూయబడిందని చెబుతూనే ఉన్నారు. మానవతా దృక్పధాన్ని ప్రతీ కోణంలోనూ చిత్రిస్తూనే ఉన్నారు. సమాజంలో ఉన్న సమస్యలను చిత్రస్తూనే వ్యక్తి చైతన్యం గురించి ఆలోచించేలా చేశారు. మనమే కాదు మన పక్క వారూ బాగుండాలనే విధంగాకవితలు, గేయాలు రాశారు. సమాజంలో మానవత్వం ఉనికిని నిలబెట్టడం కోసం నిజం పరివర్తన వంటి నాటకాలు ఎంతగానో ఉ పయోగపడ్డాయి. ఏది ఏమైనా మానవతా నివేదనలో ఆధునిక సాహిత్యరచయితలు అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని సమాజ చైతన్యం కోసం పాటుపడ్డారనేది నిజం.

1.అమృతం కురిసిన రాత్రి–తిలక్
2.దీపసభ బోయిభీమన్న
3.హరిజన శతకం–కుసుమధర్మన్న
4.విశ్వంభర –మానవతావాదం డా॥ రావికంటి వసునందన్
5.ఒంటి కంటికల–మరద్దూరి నగేష్ బాబు
6.ఆధునిక సాహిత్య విమర్శసూత్రం–కొలకలూరి ఇనాక్
7. సాహిత్య విమర్శ పదాలే డిక్షనరీ– ఎస్.ఎస్.నళిని
8. Encyclgpedia Britanica